# ముంచుకొస్తున్న మరో యుద్ధం..

న్యూయార్క్: మరో సంక్షోభం దిశలో ప్రపంచ వెళ్తోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి (యుఎన్ సెక్రటరి జనరల్) ఆంటోనియో గుటెర్రెస్ తెలిపారు. ఇజ్రాయిల్, హిజ్‌బుల్లా మధ్య ముదురుతున్న ఘర్షణ.. మరో ప్రపంచ యుద్ధానికి దారి తీసే అవకాశాలు ఉన్నట్లు ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఈ అంశం గురించి ఆయన స్టేట్మెంట్ ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడి చేసిన ఘటనలో హిజ్‌బుల్లా సీనియర్ కమాండర్ హజ్ సామి తలేబ్ అబ్దుల్లా హతమయ్యాడు. ఈ నేపథ్యంలో షియా మిలిటరీ గ్రూపునకు చెందిన అధినేత హసన్ నస్రల్లా ఓ వార్నింగ్ ఇచ్చాడు. వెస్ట్ జెరుసలామ్‌లో పూర్తి స్థాయిలో యుద్ధానికి దిగనున్నట్లు నస్రల్లా వార్నింగ్ ఇచ్చిన సందర్భంగా యూఎన్ సెక్రటరీ జనరల్ స్పందించారు. ఓ మొండి నిర్ణయం, ఓ తప్పుడు అంచనా.. మరో భారీ విపత్తును సృష్టిస్తుందని, అది సరిహద్దుల్ని దాటేస్తుందని, ఊహించని రీతికి వెళ్తుందని యూఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ అన్నారు. లెబనాన్‌ను మరో గాజాగా చూడాలన్న కాంక్ష ప్రపంచానికి లేదన్నారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :110 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: ఆదివారం 23-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## బసవతారకం ఆస్పత్రి సేవలకు రేవంత్ ప్రశంసలు



హైదరాబాద్,హైదరాబాద్ లోని బసవతారకం ఆస్పత్రి లక్షల మందికి సేవలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24 వ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బసవతారకం కాన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు అలాగే డా.నోరి దత్తాత్రేయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, నిస్వార్థంగా పేదలకు సేవలు అందించేందుకు ఈ ఆస్పత్రిని నిర్మించారని, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీ పడే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ అన్నారు. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పనిచేస్తే సరిపోదన్నారు. తెలంగాణలోని రాష్ట్ర మంత్రులు, అధికారులు సైతం 18 గంటలు పనిచేయాల్సిందేనని వెల్లడించారు. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలని, ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. హిందూపూర్ ఎంఎల్ఏ, బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ ఛైర్మెన్ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అందరికి ఆదర్శమని, .ఆయన ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా వుందిని అన్నారు. .స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఎంతో దూర దృష్టి కలిగిన వ్యక్తి.. మంచి ఆలోచన తో ఈ హాస్పిటల్ నిర్మించారు. ఆనాడు బండలతో నిండి వున్న ఈ స్థలంలో బసవతారకం ఆస్పత్రి కట్టారు. ఇప్పటికి మంచి సేవలు అందుతున్నాయి.. భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయి గారు అప్పట్లోనే ఈ హాస్పిటల్ కోసం 6 కోట్లు మంజూరు చేసి హాస్పిటల్ బలోపేతానికి దోహదపడ్డారు.. ఇటువంటి గొప్ప హాస్పిటల్ కి ఛైర్మన్ గా పని చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఎమ్మెల్యే గా హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్ ని తీర్చి దిద్ది కార్పోరేట్ తరహా వైద్యం అందిస్తున్నాం..అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో కూడా త్వరలో బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ప్రారంభించనున్నాం..ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రంలో గతంలోనే చంద్రబాబు గారు స్థలం కేటాయించారు..అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు బాలయ్య తెలిపారు.

## తోడుదొంగల్లా తెలంగాణ ఆస్తులను తాకట్టుపెడుతున్నారు..

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్ధాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కేటీఆర్) పేర్కొన్నారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్ధాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొ గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించింది. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక తట్టెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపింది. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించింది. ఆ సంస్థని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుంది. కానీ రేవంత్‌లను ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వంలో టాక్లి, బెల్లోర గనులు స్వాధీనం చేసుకున్న విషయం మర్చిపోకుండా హితవు పలికారు. తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, ప్రభుత్వాలు తోడుదొంగల్లా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.




## సింగరేణి పై రేవంత్, కెటిఆర్ ల మధ్య మాటల తూటాలు

హైదరాబాద్,సింగరేణిలో బొగ్గు గనుల వేలంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలే కాదు.. ట్వీట్ ఫైట్లూ కంటిన్యూ అవుతున్నాయి. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పీసీసీ అధ్యక్షుడిగా 2021లో బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, 4 బ్లాక్‌లను సింగరేణికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలంటూ నాటి రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేశారు కేటీఆర్. అప్పుడు వేలాన్ని వ్యతిరేకించి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక వేలం పాట కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను పంపించడం ఏంటని ప్రశ్నించారు. మీలో మార్పుకు గల కారణాలు చెప్పాలని ఎక్స్ వేదికగా నిలదీశారు. ఇక కేటీఆర్ ట్వీట్‌ను రేవంత్ రెడ్డి రీట్వీట్ చేస్తూ పాయింట్ టూ పాయింట్ రిప్లై ఇచ్చారు. తెలంగాణ సంస్థల ప్రైవేటీకరణను, తెలంగాణ ప్రజల వాటాల విక్రయానికి కేంద్రం పూనుకున్నా, కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నించినా, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు అడుగడుగునా వ్యతిరేకించారని వెల్లడించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేంద్రం సింగరేణి గనులను తొలిసారి వేలం వేసిందని, రెండు ప్రైవేటు కంపెనీలకు అప్పగించిందని అన్నారు. అప్పుడే అరబిందో, అవంతిక కంపెనీలకు కట్టబెట్టిందని చెప్పారు. అప్పుడు బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడలేదు..? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. సింగరేణి గనులను ప్రైవేటీకరించడం, వేలం వేయడాన్ని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అప్పుడే వ్యతిరేకించారని తెలిపారు. అవంతిక, అరబిందో కంపెనీలకు అప్పగించిన బొగ్గు బ్లాకులను రద్దు చేసి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారని వెల్లడించారు. ఈ మేరకు భట్టి విక్రమార్క రాసిన లేఖను జత చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, ఆస్తులు, హక్కులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనన్నారు. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్‌తోనే సురక్షితం. మన బొగ్గు.. మన హక్కును కాపాడి తీరుతాం అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు రిప్లై ఇచ్చారు



సీఎం రేవంత్ రెడ్డి.

కెటిఆర్ రీ ఎన్ కౌంటర్

సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు చూసి తన సమాధిలో గోబెల్స్ ఉలిక్కిపడ్డారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి యత్నిస్తోందని ఆరోపించారు. రేవంత్ ట్విట్ పై ఘాటుగా స్పందించిన కెట్నీర్ తెలంగాణలో బొగ్గు బ్లాకుల అమ్మకాలను బిఆర్ఎన్ వ్యతిరేకించిందన్నారు."మీ ప్రభుత్వంలో మాదిరిగా మా ప్రభుత్వం నుంచి ఎవరూ వేలంలో పాల్గొనలేదు. చివరి రౌండ్‌లో 2 బ్లాకులను కేంద్రం ఏకపక్షంగా వేలం వేసింది. తెలంగాణ ఆస్తులు, హక్కులు, వనరులు తాకట్టు పెట్టే యత్నం చేస్తున్నారు. ఆస్తులు తాకట్టు పెట్టే నేరాల్లో కాంగ్రెస్, భాజపా భాగస్వాములు. రాష్ట్ర నదీ ప్రాంత హక్కుల రక్షణలో కాంగ్రెస్ విఫలమైంది. సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణలో భాజపాకు కాంగ్రెస్ సహకారం అందించింది. అన్ని రంగాలకు ద్రోహం చేస్తున్న పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారు" అని కేటీఆర్ విమర్శించారు.

## సీనియర్ సభ్యుడు అయ్యన్నను స్పీకర్ గా చూడటం ఆనందంగా ఉంది



అమరావతి,తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత సీనియర్ శాసనసభ్యుల్లో ఒకరైన అయ్యన్నపాత్రుడు నేడు శాసనసభ అధ్యక్ష పదవిలో చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు టిడిపి సభానాయకుడు చంద్రబాబు.. గతంలో మిమ్మల్ని సభలో ఎమ్మెల్యేల మధ్య చూసిన తాను ఇప్పుడు అధ్యక్ష స్థానంలో చూస్తుంటే మరింత ఎంతో ఆనందంగానూ, గర్వంగానూ ఉందని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఆయన స్పీకర్ చైర్ లో కూర్చోబెట్టిన అనంతరం చంద్రబాబు ప్రసంగిస్తూ,అందరి ఆమోదంతో, 16వ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అని తెలిపారు. ఆనాడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించి, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు ఇచ్చిన మేరకు అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని, అప్పటికి ఆయన వయసు 25 సంవత్సరాలని చెప్పారు.. అక్కడ్నించి ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారిగా ఎంపీగా గెలిచి మంత్రిగానూ తెలుగు రాష్ట్రాల్లో తనదైన ప్రత్యేక ముద్రను వేయగలిగారని ప్రశంసించారు.. ఏ పదవి ఇచ్చినా ఆ పదవికి వన్నె తీసుకువచ్చిన వ్యక్తి అయ్యన్న పాత్రుడు అని చంద్రబాబు చెప్పారు..ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలవడం, 16 ఏళ్లు మంత్రిగా పనిచేయడం, 1996లో అనకాపల్లి ఎంపీగా గెలుపొందడం, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పదేళ్లు పనిచేయడం సాంకేతిక విద్య, అటవీ శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా,. మూడు సార్లు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేచే యడం ఆయన ప్రతిభ దక్కిన గౌరవం అంటూ విశ్లేషించారు..అయ్యన్న పాత్రుడు పోరాట యోధుడని,, రాజీపడని నాయకుడని అంటూ , విశిష్టమైన లక్షణాలు ఉండే వ్యక్తి. తెలుగు రాష్ట్రాల్లో ఏ మారుమూల ప్రాంతంలోనైనా అయ్యన్నపాత్రుడు గురించి అడిగితే చెబుతారన్నారు.. . ఆయన వయసు 66 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పుడు కూడా ఫైర్ బ్రాండే నంటూ . ఆయన చివరి క్షణం వరకు ఫైర్ బ్రాండ్ గానే కొనసాగుతారని తేల్చి చెప్పారు చంద్రబాబు..ఈ అసెంబ్లీలో చాలామంది మొదటిసారి ఎమ్మెల్యేగా వచ్చిన వాళ్లు ఉన్నారని,%ొ% కొందరు రెండోసారి ఎమ్మెల్యేలుగా వచ్చిన వాళ్లు ఉన్నారని అంటూ అయ్యన్నపాత్రుడు 42 ఏళ్లుగా ఒక నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని, అక్కడే ఏడు పర్యాయాలు గెలవడం అనేది ఒక అరుదైన విషయమని చంద్రబాబు చెప్పారు.. చాలామందికి రెండు, మూడు సార్లు గెలిచేసరికి వారి మనస్తత్వం మారిపోతుందని . అయ్యన్నపాత్రుడు అందుకు భిన్నమైన వ్యక్తి అని పేర్కొన్నారు. అప్పటికీ ఇప్పటికీ అదే చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని,. పార్టీని కన్నతల్లిలా భావిస్తూ 42 ఏళ్లుగా పసుపు జెండాను మోస్తూనే ఉన్నారని ప్రశంసలు కురిపించారు..రాష్ట్రాభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధిని కాంక్షించే వ్యక్తి అయ్యన్న అని అన్నారు. ముఖ్యంగా విశాఖ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కోసం పాటుపడ్డారని, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు నీళ్లు కావాలి, గోదావరి నీళ్లు రావాలి, ఆ ప్రాంతం కూడా బాగుపడాలి%ొ% మా కరవు ప్రాంతానికి నీళ్లు కావాలని క్యాబినెట్ మంత్రిగా వెంటపడి సాధించుకున్న వ్యక్తి అయ్యన్న పాత్రుడు అని పేర్కొంటూ అందుకు ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు చంద్రబాబు..

### అయిదేళ్లు అయనకు కష్టాలు

కష్టాలు అందరికీ వస్తాయని, . ఆయన తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎదుర్కోనంత ఇబ్బందులు గత ఐదేళ్లుగా ఎదుర్కొన్నారన్నారు.. అదీ మామూలుగా కాదని, ఆయన ఇంట్లోకి గోడలు పగలగొట్టుకుని వందల మంది పోలీసులు వచ్చి. అది కూడా రాత్రివేళ వచ్చి భయానక వాతావరణాన్ని సృష్టించార న్నారు.ఒక పోలీస్‌స్టేషన్‌లో కాకుండా ఆయనపై అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టారన్నారు.. రాత్రివేళ తీసుకుపోయి ఒక స్టేషన్ నుంచి మరో స్టేషన్ కు తిప్పినా ఆయన ఎక్కడా భయపడలేదన్నారు. ఆయనపై 23 కేసులు పెట్టారని, అందులో 10 కేసులు సీఐడీ వాళ్లవేనన్నారు.. అయినప్పటికీ రాజీలేని పోరాటం చేసి ముందుకు వెళ్లారన్నారు..60 ఏళ్లు దాటిన ఆయనపై ఆఖరికి అత్యాచారం కేసు కూడా పెట్టారని అంటూ ఇది జగన్ మార్క్ పాలనకు అద్దంపడుతుందని చెప్పారు..

### అయ్యన్నను ఆదర్శంగా తీసుకోండి..

ఈ సభలో ఉండేవారందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నా. ప్రతి ఒక్క నాయకుడి జీవితంలోనూ కొన్ని స్ఫూర్తిదాయక ఘటనలు ఉంటాయి. అయ్యన్న పాత్రుడి జీవితంలో ఉండే పాజిటివ్ అంశాలను మీరు కూడా గమనించాలి , వాటిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలి అంటూ తన ప్రసంగాన్ని ముగిస్తూ కొత్తగా ఎన్నికైన స్పీకర్ అయ్యన్నకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు చంద్రబాబు..

## రాజకీయ కక్షతో దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లిన చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ (వైఎస్ జగన్). తాడేపల్లిలో దాదాపు పూర్తికావొచ్చిన వైసీపీ కేంద్ర కార్యాలయానికి ఒక నియంత బుల్డోజర్లతో కూల్చివేయించారని ఫైరయ్యారు. కోర్టునూ బేఖాతరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయని దుయ్యబట్టారు. ఎన్నిలక తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు.. ఈ ఘటనతో ఈ ఐదేండ్ల పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చాం. ఈ బెదిరింపులకు, కక్షసాధింపు చర్యలకు వైసీపీలొగ్గేది లేదని, వెన్నుచూపేది అంతకన్నా లేదని స్పష్టం చేశారు. ప్రజల కోసం, ప్రజల కోసం, ప్రజలతోడుగా గట్టి పోరాటాలు చేస్తామన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు దుశ్చర్యలను ఖండించాలని ఎక్స్' వేదికగా నిర్ణయించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారు. ఒక నియంత తాడేపల్లిలో దాదాపు పూర్తికావొచ్చిన @YSRCParty కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టునూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయి. ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు, ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారు. ఈ బెదిరింపులకు, ఈ కక్షసాధింపు చర్యలకు ఏ తలొగ్గేది లేదు, వెన్నుచూపేది అంతకన్నా లేదు. ప్రజల కోసం, ప్రజలకోసం, ప్రజలతోడుగా గట్టిపోరాటాలు చేస్తాం. దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు దుశ్చర్యలను ఖండించాలని కోరుతున్నాను' అని ట్వీట్ చేశారు. కాగా, తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని శనివారం తెల్లవారుజామున బుల్డోజర్లతో నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కేవలం రెండు గంటల్లోనే పార్టీ ఆఫీసును బుల్డోజర్ల సాయంతో అధికారులు ధ్వంసం చేశారు. తెల్లవారకముందే సీఆర్డీఏ ప్రకటనను మున్సిపల్ అధికారులు అమలు చేశారు. గేట్లు మూసేసి మరీ భారీ పోలీసుల మోహరింపు మధ్య కూల్చివేత జరిగింది. సీఆర్డీఏ ఆదేశాలపై కోర్టును ఆశ్రయించినా.. అవేమీ పట్టించుకోకుండా, నోటీసులివ్వకుండా నిర్మాణాన్ని కూల్చివేశారు. చంద్రబాబు నివాసం నుంచి టీడీపీ ఆఫీస్ మార్గంలో వైసీపీ కేంద్రానికి వెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారు. ఒక నియంత తాడేపల్లిలో దాదాపు పూర్తికావొచ్చిన @YSRCParty కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టునూ బేఖాతరు చేశారు. రాష్ట్ర చట్టం, న్యాయం పూర్తిగా...

### ఈ జిల్లాల్లో భారీ వర్షాలు..! ఎల్లో అలర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

హైదరాబాద్, తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్,

## నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే చర్యలు...

సిరిసిల్ల, జిలాల్లో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో గతంలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగిందని, నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లా నుంచి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళే వారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా నుండి ఉపాధి కోసం వెళ్ళే వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని, నకిలీ వీసాలు ఇచ్చి, పాస్ పోర్ట్ లు దగ్గర ఉంచుకొని ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్లపై జిలాల్లో గత సంవత్సరం 34 కేసుల్లో 38 మందిని అరెస్ట్ చేసి 09 మందిని జైలుకి తరలించడం జరిగిందని, ఈ సంవత్సరం 34 కేసులలో 58 మందిని అరెస్ట్ చేసి ఇద్దరిని జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఉపాధి కోసం గల్ఫ్ వెల్లేవారు నకిలీ ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందాలని సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని ఎస్పీ సూచించారు.



## సంపాదకీయం

ఆదివారం 23-06-2024

### కులరహిత సమాజం మన లక్ష్యం కావాలి !

కులరహిత సమాజం కావాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ వారే మళ్లీ కులాల కుంపట్లు పెడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కులగణన ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని హామీ ఇచ్చింది. ఇది ఓ రకంగా కాంగ్రెస్‌కు ఇండియా కూటమికి కలిసి వచ్చింది. అందుకే కూటమి సీట్లు పెరిగాయి. బిజెపి సీట్లు తగ్గాయి. దేశంలో రాజకీయ పార్టీలు కులాలను ఎగదోస్తూ పబ్బం గడుపుకుంటున్నాయి. నిజానికి ఆర్థిక సర్వే జరగాలి. ఏకులంలో ఎంతమంది అన్నది కాకుండా కేవలం ఆర్థిక పరిస్థితులను మదింపు చేసి కుటుంబాల సంఖ్యను లెక్క తీస్తే వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చేయాలి. ఆర్థికంగా కుంగిపోతున్న వారిని కులాలుగా కాకుండా దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారిగా చూడాలి. కానీ రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఇలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రజలు కూడా కులాలు ఉండాలనే కోరుకుంటున్నారని, మొన్నటి ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. ఏపీలో ఫలితాలే ఇందుకు నిదర్శనం. అందుకే కులాలు, మతాలు ఉండవద్దంటున్న వారే ఉమ్మడి పౌరస్మృతి అనగానే ఉలిక్కిపడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు ముందుంటారు. వారి తరవాత ముస్లిం ఓట్ల భయంతో కాంగ్రెస్ తదితర పార్టీలో జతకడతాయి. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అన్న పదం రాగానే ఈ పార్టీలకు వణుకు పుడుతుంది. దేశం ఏమైనా ఫర్వాలేదు. దేశంలో ఓట్లతో లబ్ది పొందడమే వారికి కావాలి. కులాలు వద్దంటారు. మతాలన్నీ సమానమంటారు. అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అంటూ గొంతు చించుకుంటారు. చట్టం వద్దకు వచ్చే సరికి కులాలు మతాల ఆధారంగా చట్టాలు ఉండాలంటారు. బిసిలకు వేరు...ఎస్సీలకు వేరు...మైనార్టీలకు వేరు...ఇలా అనేక రకాల చట్టాలు ఉండాలని కోరుకుంటున్న రాజకీయ నేతలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వస్తున్నాయి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పెరుగుతోంది. ప్రజలంతా ఒకే విధమైన చట్టానికి కట్టుబడి ఉండాల్సిందే. కులాలు, మతాల వారీగా చట్టాలను అమలు చేయడం కుదరదని గుర్తించాలి. ఒకేదేశం..ఒకే చట్టం నినాదం చట్టంగా మారితేనే..దేశంలో ఐక్యత సాధిస్తాం. ఇంతకాలం ఇలా నినదించిన బిజెపి ఇప్పుడు తన లక్ష్యానికి అనుగుణంగా దేశంలో కులరహిత సమాజం కోసం ముందుకు సాగాలి. నిజానికి కుల, మతాచారాలు వేరు. చట్టాలు వేరు. ఒకరి ఆచారాలను మరొకరు గౌరవించాల్సిందే. ఎవరి అంతర్గత ఆచారాలను కూడా విమర్శించడం లేదా తక్కువ చేయడం సరికాదు. దానికి చట్టాలకి తేడా ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వం ఓ ముసాయిదా చట్టాన్ని రూపొందించాలి. ప్రపంచంలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలి. రాజకీయాలతో సంబంధం లేకుండా కఠినంగా ముందుకు సాగాలి. దొంగతనాలు, దోపిడీలు, పెళ్లిళ్లు, విడాకులు వంటి విషయాల్లో చట్టాలు మానవులందరికీ ఒకే రకంగా ఉండాలి. కులానికో, మతానికో పద్దతి అంటూ ఉండరాదు. దీనిపై ప్రజల్లో కూడా చర్చ చేయించాలి. చర్చకు పెడితే ఇప్పటివరకు ఉన్న అనేక అపోహలు తొలగిపోతాయి. మోడీ సర్కార్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి పౌరస్మృతి గురించి చెబుతున్నా నేటికీ దానిని చట్టరూపంలోకి తీసుకురాలేదు. రాజ్యాంగబద్ధమైన నిర్ణయం ఇప్పటికీ తీసుకో లేదు. ఉమ్మడి పౌరస్మృతిని ముస్లింలు లేదా ఇతర మతం వారెవరైనా గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అసవరం కూడా లేదు. మానవులుగా మన హక్కులకు భంగం కలగ కుండా చూడాలి. ఉమ్మడి పౌరస్మృతి అనగానే ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారని రాజకీయ పార్టీలు చేస్తున్న విమర్శలు లేదా ఆరోపణలను ప్రజలే తిప్పి కొట్టాలి. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీల తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే మతప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. ఇంకా కులాలు, ప్రాంతాలుగా, మతాలుగా దేశాన్ని విభజించాలన్న భావన నుంచి బయటపడాలి. ప్రజలంతా ఒక్కటిగా చట్టానికి లోబడే వ్యవహారాల్లో కులమతాలకు ప్రాధాన్యం ఉండరాదు. ఏ మతానికి చెందిన వారయినా ఇతర మతాల వారితో సఖ్యంగా ఉండాల్సిందే. పరస్పరం గౌరవించుకోవాల్సిందే. కులం,మతంపట్టింపులు లేనివారు కూడా దీనిని బలంగా నమ్ముతున్నారు. దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు వేరు. ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడం వేరు. ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా వారికి ప్రభుత్వ పథకాలు అందాల్సిందే. కులాల వారీగా పథకాలు అన్నది సరికాదు. ఆర్థిక వెనకబాటు కారణంగా ఏ కులమైనా..ఏ మతమైనా లబ్ది పొందాల్సిందే. ఉమ్మడి చట్టం లేకుంటే రానురాను ఇంకా కులాలు, మతాల వారిగా చట్టాలు కావాలని కోరేవారి డిమాండ్ పెరుగుతుంది. ఇది దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. మేం ఫలాన మతం లేదా కులాల వారం కనుక..మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి కనుక మాకు చట్టం వేరుగా ఉండాలన్న డిమాండ్ వచ్చినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. హిందూమతంలోనే కులాల వారీ భిన్న ఆచారాలు,భిన్న వ్యవహారాలు ఉన్నాయి. వీరిని వర్గాలుగా గుర్తించి ప్రత్యేక చట్టాలను రూపొందించలేదం. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే అదేదో ముస్లింలకు సంబంధించిందని ఇప్పటికీ గోల చేస్తున్నారు. అక్కడి కొన్ని పార్టీలు ఇంకా 370 పునరుద్దరణ జరగాలని కోరుకుంటున్నాయి. వారికి ప్రజల బాధలు పట్టవని గుర్తించాలి. దేశంలో ఒక్కో ప్రాంతానికి ప్రత్యేక చట్టాలు ఉంటే ఎంతటి అనర్థాలకు దారితీస్తుందో కశ్మీర్ పాఠాలు చెబుతాయి. దేశం నుంచి విడివడ్డ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వేరుగా చెప్పనక్కర లేదు. ఒక కులానికి చెందిన వారు మరో కులం, మతానికి చెందిన వారిని వివాహం చేసుకో కూడదని తీర్మానాలు చేస్తున్న పంచాయత్‌లు సాగుతూనే ఉన్నాయి. పరువు హత్యలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ సమ్మతమా అన్నది ఆలోచన చేయాలి. ఒకప్పటి సతీసహగమనాన్ని తన్ని తరిమేసాం. అంటరానితనాన్ని రూపుమాపుకున్నాం. అస్పృశ్యతను రూపుమాపుకున్నాం. ప్రపంచంలో మార్పులు వస్తున్నాయి. ఏకధృవ ప్రపంచం ఏర్పడ్డది. ఇలాంటి సందర్భంలో ప్రజలంతా ఒక్కటే అన్న భావన వచ్చింది. అయినా ఇంకా ఎవరికి వారు తమ కులాన్ని, మతాన్ని రాజకీయ అవసరాల కోసం మార్చాలని చూస్తున్న తీరు ఉపేక్షించ రాదు. అందుకే చట్టాలు పటిష్టంగా ఉండాలి. కఠినంగా వాటిని అమలు చేస్తూ ఉండాలి. ఇప్పటికే రాష్ట్రాల వారీగా చట్టాలు ఉన్నాయి. వీటినీ సమీక్షించాలి. దేశవ్యాప్తంగా ఒకే చట్టం ఉండాలి. ప్రజలను ఒక్కటి చేసేలా చట్టాలు ఉండాలి. రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేయడం, బుజ్జగింపు చర్యలు తీసుకోవడం సరికాదు. ఈ అసమానతలు తొలగాలి. ఇలాంటి స్థితిలో అందరూ సమానమే, ఒకటే అనే భావనను అంగీకరించాల్సిందే. అప్పుడే దేశం ఒక్కటిగా ఉంటుంది. ఉమ్మడి పౌరస్మృతి మాత్రమే దీనికి పరిష్కారం చూపగలదు. దీనికోసం ఇంకా కాలయాపనచేయడం సరికాదు. రాజకీయ పార్టీల అభిప్రాయాల ను తీసుకుంటూనే..దేశహితం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగాలి. ఎన్‌డి కూటమి నేతలే ఇందుకు అడుగు వేయాలి. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ స్ఫూర్తి మరింత ఆదర్శం కాగలదు. దేశాన్ని కట్టిపడేసి భారత్ ఒక్కటే అన్న భావనను తీసుకుని రావాలి.

# ఈ సీన్ల కోసమే కదా వెయిటింగ్ !



అమరావతి,ఎన్నాళ్లో వేచిన ఉదయం అన్నట్లుగా కొత్త అసెంబ్లీ కోసం అంతా ఎదురుచూశారు. కొన్ని సన్నివేశాలు తనివి తీరా చూడాలని కలలు కన్నారు. సరిగ్గా రెండున్నరేళ్ల క్రితం 2021 వర్షాకాల సమావేశాలలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు విపక్ష బెంచీల నుంచి లేచి నిలబడి ఒక భారీ శపథం చేశారు. ఈ అసెంబ్లీ కౌరవ సభ. ఈ సభలో తాను ఉండలేని అని ఒక దండం పెట్టేశారు. మళ్లీ గౌరవ సభగా మార్చి సీఎం గానే అడుగు పెడతాను అని బాబు స్పష్టం చేశారు. అలా జరగని నాడు రాజకీయాలను మానుకుంటాను అని కూడా చెప్పారు. ఇపుడు సీన్ కట్ చేస్తే చంద్రబాబు తాను శపథం చేసినట్లుగానే అసెంబ్లీలోకి దర్జాగా అడుగు పెట్టారు. ఆయన అసెంబ్లీలోకి ముఖ్యమంత్రిగా అడుగు పెడుతూ గడపకు ప్రణామం చెసారు. ఆయన చాంబర్ లో వేద పండితుల ఆశీస్సులు అందుకున్నాక బాబు సభలోకి వచ్చారు. మొత్తం సభలో సభ్యులు అంతా స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. నిజం గెలిచింది అంటూ ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శించారు. ఇక సభా నాయకుడిగా చంద్రబాబు ప్రమాణం చేసినపుడు సభ మొత్తం భావోద్వేగానికి గురి అయింది. ఇదే సభలో బాబు గతంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు అని తలచుకున్నారు. సభలో ఇక మీదట బాబు సీఎం గా తనకు ప్రజలు ఇచ్చిన హోదాతో చక్కగా పాలిస్తారు మంచి శాసనాలు తీసుకుని వస్తారు అని ఎమ్మెల్యేలు అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సభలో మరో అపురూప దృశ్యం ఆవిష్కృతం అయింది. అదేంటి నటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ఉప ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి విజయ దరహాసంతో అడుగు పెట్టారు. ఆయన పార్టీ పెట్టి పదేళ్ళు అయిందని అసెంబ్లీ గేటు కూడా తకనివ్వమని వైసీపీ నేతలు హేలన చేశారు. రెండు చోట్ల ఓటమి పాలు అయ్యారని పదే పదే విమర్శలు చేశారు. అలా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న పవన్ కళ్యాణ్ చివరికి 21 అసెంబ్లీ సీట్లను రెండు ఎంపీలను గెలుచుకుని వంద శాతం సక్సెస్ రేటు తో సభలోకి అడుగుపెట్టారుదాంతో పవన్ ప్రమాణ స్వీకారం సన్నివేశాలు కూడా ఎంతో ఎమోషన్ ని కలిగించాయి. ఆ సన్నివేశాలను జన సైనికులు షేర్ చేస్తూ సామాజిక మాధ్యమాలలో పండుగ చేసుకున్నారు. పవన్ అంటే లయన్ అని వారు అభివర్ణిస్తున్నారు. ఇలా ఇద్దరి విషయంలో పండిన భావేద్వేగాలు ఈ సారి సభలో చిరస్మరణీయమైనవి అని అంటున్నారు. అదే విధంగా చూస్తే గత అసెంబ్లీలో 151 ఎమ్మెల్యేలతో ఎదురులేని నేతగా నిలిచి తనదైన దర్జాను తో సభను శాసించిన జగన్ కి ఈసారి చేదు అనుభవమే ఎదురైంది. కేవలం 11 మంది ఎమ్మెల్యేలతో ఆయన సభకు రావడం జరిగింది. ఇక ప్రమాణం చేస్తున్నపుడు జగన్ పూర్తిగా ముభావంతోనే ఉన్నారు. ఆయన ప్రమాణం చేస్తున్నప్పుడు మాత్రం అసెంబ్లీ అంతా పూర్తిగా సైలెంట్ అయింది. అయితే జగన్ తన ప్రమాణం సైతం అన్యమనస్కంగా చేసారా అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే వైఎస్ జగన్ మోహన అని ఆగి మళ్ళీ జగన్మోహన్ రెడ్డి అని పూర్తి చేశారు. ఇలాంటి రోజు వస్తుందని అసలు ఊహించలేదని వైసీపీ శ్రేణులు నిరాశ నింపుకోగా జగన్ ప్రమాణం సైతం భావోద్వేగాలను నింపింది.

# ఐదేళ్ల అవినీతిపై విచారణ జరగాల్సిందే

అమరావతి,ఐదేళ్లుగా ఈ అసెంబ్లీ వైపే రాలేదని.. ఇప్పుడు అతి పెద్ద విజయంతో వచ్చామని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. అసెంబ్లీ లాబీల్లో ఎంపీ సీఎం రమేష్ మీడియాతో చిట్‌చాట్ చేశారు.

గత ఐదేళ్ల కాలంలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. మద్యం, ఇసుక మాఫియాల మీదే కాకుండా చాలా శాఖల్లో అవినీతి భారీ ఎత్తున జరిగిందన్నారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు, పీపీఏల్లో భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల కేటాయిపుల్లోనూ అక్రమ లావాదేవీలు చోటు చేసుకున్నాయని సీఎం రమేష్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖలో కూడా అవినీతి జరిగిందన్నారు. శాఖల వారీగా అవినీతి ఎక్కడెక్కడ జరిగిందో వెలికి తీయాలన్నారు. ఐదేళ్ల కాలంలో ఏపీలో జరిగిన అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

# ఫీజుల నియంత్రణకు దారేది?



హైదరాబాద్,ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీ మొదలైంది. ప్రస్తుత మార్కెట్‌లో అత్యంత లాభసాటి వ్యాపారాల్లో విద్య ఒకటిగా మారింది. ప్రజాప్రతినిధుల నుంచి వ్యాపారుల వరకూ అందరూ ఇందులో పెట్టుబడులు పెడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే వీరి వ్యాపారం మొదలవుతుంది. అడ్మిషన్ల టైంలోనే పుస్తకాలు, యూని ఫాం, బ్యాగు, షూలను విక్రయిస్తూ అదనపు ఆదాయం గడిస్తున్నాయి. అది కూడా రెట్టింపు రేట్ల దోపిడీ తో పుస్తకాల విక్రయాల ద్వారా ప్రైవేటు స్కూళ్లు తల్లిదండ్రుల జేబులను ఖాళీ చేస్తున్నాయి. దీంతో తల్లిదండ్రులు వణికిపోతున్నారు. ఒక్కో స్కూల్లో బ్రాండ్‌ను బట్టి ఫీజు వసూలు చేస్తున్నారు. వీటితో పాటు నోటు బుక్స్, పాఠ్య పుస్తకాలను అమ్ముతుంటారు. స్కూల్ యూనిఫామ్ దీనికి అదనం. సరే పుస్తకాలు బయట కొనుకుందామంటే అది కుదరదు. స్కూల్లోనే వాటిని కొనుగోలు చేయాలి. నర్సరీ చదువుతున్న చిన్నారుల పుస్తకాల కోసం సుమారు రూ. 5 వేలు చెల్లించాల్సి వస్తోందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు బకాయి చెల్లించని యెడల వచ్చే విద్యా సంవత్సరం పుస్తకాలు ఇవ్వడం లేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రెండేళ్ల ఫీజు ఒకేసారి చెల్లిస్తేనే పాఠ్యపుస్తకాలు ఇస్తామంటూ ఇబ్బంది పెడుతున్నారు తల్లిదండ్రులు. విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోక పోవడంతో వారి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏటేటా భారీగా మారుతున్నాయి. పలు ప్రైవేట్ పాఠశాలలు, ప్రదర్శన, కిడ్స్ ప్లే స్కూల్స్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరానికి గాను కొన్ని పాఠశాలల్లో ఏకంగా 25% వరకు ఫీజులు పెంచారు. కొన్ని పాఠశాలలు 40 %-% 50% వరకు భారం మోపుతున్నాయి. ఇప్పటికే చాలా పాఠశాలల వివరాలు తల్లిదండ్రులకు సమాచారం అందాయి. పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని ఆశపడి మీకు తలకు మించిన భారమే అయినప్పటికీ ప్రైవేటు పాఠశాలల్లో చేర్చుకునేందుకు తల్లిదండ్రులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అయితే వివిధ రకాల ప్రత్యేకతలు చూపిస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు మోత మోగిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలో ముఖ్యంగా ఎల్‌కెజీ, యుకెజీ ఫీజులు ఇంజినీరింగ్, ఎంబిబిఎస్ విద్యార్థుల సెమిస్టర్ ఫీజులతో సమానంగా ఉంటాయి. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఎల్‌కెజీ ఫీజులు సుమారు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సిలబస్ వంటి వివిధ రకాల ప్రత్యేకతలను కల్పిస్తున్నటువంటి యాజమాన్యాలు ఎల్‌కెజీ స్టూడెంట్‌కు రూ. లక్ష 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో ప్రస్తుతం కనిష్ట ఫీజు పలు పాఠశాలల్లో ఒకటవ తరగతికి రూ. 30 వేల వరకు ఉంది. కొంచెం మంచి ఫలితాలు సాధిస్తున్నటువంటి, ప్రచారం చేసుకున్నటువంటి కొన్ని స్కూళ్లలో రూ. 45 వేల వరకు ఉంది. ఇక వివిధ రకాల ఫీజుల పేరుతో జరుగుతున్నటువంటి అదనపు వసూళ్లు తల్లిదండ్రులకు భారంగానే మిగులుతున్నాయి. అదనంగా రూ. 5 వేల వరకు ఉంటున్నాయి. ఇదే కాక బస్సు ఫీజును విడిగా వసూలు చేస్తున్నారు. ప్రవేటు పాఠశాలల్లో సౌకర్యాలను బట్టి ఫీజులు ఉండాలనేది గత ప్రభుత్వం విడుదల చేసినటువంటి మార్గదర్శకాల్లో ఉంది. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల జీతాలు కలిపి 90 శాతం లెక్కవేసి మిగిలిన 10% పాఠశాల లాభంగా నిర్ణయించి దాన్ని బట్టే ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ లెక్కన చిన్న పాఠశాలకు ఎంత ఫీజు ఉండాలి. సమర్పించిన సంస్థలకు ఎంత ఫీజు ఉంటుందో తెలుస్తుంది. ఆ ఫీజు అమలు ఎలా ఉందనే విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ పాఠశాలలను నియంత్రించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ స్కూళ్లను నడిపిస్తున్నటువంటి పాఠశాలలపై విద్యాశాఖ చర్యలు తూతూ మంత్రంగానే ఉన్నాయి. సొంత గ్రౌండ్ కలిగినటువంటి పాఠశాలలు చాలా తక్కువ. కనీస ప్రమాణాలు విద్యా నిబంధనలు పాటించకుండా నడుస్తున్నాయి. అయితే కేవలం ఫలితాలను ప్రచారం చేసుకుంటున్నటువంటి పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులను ఏడాదికి ఏడాది పెంచుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మానసిక క్షోభను కలిగిస్తున్నాయి. తమ పిల్లలకు మంచి విద్యను అందించాలంటే సదుద్దేశంతో మాత్రమే పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అలాగే ప్రతి సంవత్సరం పాఠశాలలు మారితే పిల్లలకు ఇబ్బంది అవనే ఉద్దేశంతో మార్చకుండా ఒకే దగ్గర విద్యను అభ్యసించే విధంగా తోడ్పాటును అందిస్తారు. పేరెంట్స్ నమ్మకాన్ని అవకాశంగా మలుచుకున్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న డిమాండ్ కూడా రోజురోజుకు పెరుగుతున్నది. ప్రతి పాఠశాలలో చదివేటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యంతో కలిపి ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి. కానీ ఇది ఎక్కడ కూడా ఏర్పాటైనటువంటి దాఖలాలు లేవు. వాస్తవానికి కమిటీ సమావేశమై ప్రస్తుత పరిస్థితులకు అనుకూలంగా ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. కానీ ప్రైవేట్ పాఠశాలలు పాటించడం లేదు. అదే విధంగా ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్, డిగ్రీ చదివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించుకొని వారితోనే విద్యను బోధిస్తున్నారు. ఇవి బయటకు తెలియకుండా ఒకరిద్దరూ అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులను, కేరళ టీచర్లను నియమించుకొని వారిచే బోధన చేస్తూ హంగామా చేస్తున్నారు. ఇతర విద్యార్థులకు కూడా వారి వయస్సుకు తగ్గట్టుగా పుస్తకాలు ఉన్నాయి. వయసుకు మించి పుస్తకాల బరువును మోస్తున్నారు. ఇంకా సాధారణ చదువులతో పాటు ఐటి ఫౌండేషన్ అంటూ మరికొంత రుసుము, యోగ, సంగీతం, డ్రాయింగ్, డాన్స్ అని ఇతర వాటికి కూడా విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారు. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్చేందుకు వచ్చి వెనక్కి వెళ్లలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ -6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్ - 11 ప్రైవేట్ యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజు వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్- 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాల నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్- 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25% సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవే కాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడం లేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ ఫీజుల నియంత్రణ నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలను రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, విద్యావేత్తలు, చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా పిల్లలను నడిపించే బాధ్యతను నిర్వహిస్తున్నాయి. ఈ విధంగా చేసినట్లయితే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు.

# ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం

నిజామాబాద్,ప్రైవేటు పాఠశాలల తీరుపై విద్యాశాఖ అధికారుల్లో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస వసతులు కరవైనా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫీజుల విషయంలో ఇప్పటికే విద్యార్థి సంఘాలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వాటి నియంత్రణ దిశగా కనీస చర్యలకు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడి ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో విద్యను వ్యాపారం చేసేలా పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దనే నిబంధనను ఉల్లంఘిస్తున్నా..చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు సహా ఇతర వ్యవహారాల్లోనూ పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కమిషన్లతో వ్యాపారం .. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా పుస్తక విక్రయ దుకాణాలతో ముందస్తు ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నాయి. కొన్ని ప్రైవేటు బడుల్లో ఫీజులుం కొనసాగుతోంది. వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నా నాణ్యమైన విద్య ముసుగులో అక్రమార్జనకు కొన్ని పాఠశాలలు తెరతీస్తున్నాయి. బడుల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దని.. ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశించినా జిల్లాలో ఆ వ్యవహారం బాహాటంగానే సాగుతోంది. కాసుల కక్కుర్తితో బడిలో వ్యాపారం నడుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారు చెప్పిన ఫీజును కాదనలేక.. పుస్తకాలను మరో చోట కొనలేక నానాతంటాలు పడుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలకే రెండువేల వరకు ఖర్చవుతోంది. ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు. వీటికితోడుగా రాత కోసం మరో 10 నోటు పుస్తకాలను కొనాల్సిందే. బడికి బస్సులోనే పంపాలి. ఇందుకోసం నెలకు రవాణా రుసుం కట్టాలి. పుస్తకాలకు డ్రెస్‌లకు మరో రెండు వేలు, బెల్టు, బ్యాగు, బూట్లు ఇతర నోటు పుస్తకాలకు మరో మూడువేలు వసూల చేస్తున్నారు. పిల్లలుఫలానా షాపులోనే ఇవన్నీ కొనే విధంగా రహస్య ఒప్పందాలు కొందరు కుదుర్చుకున్నట్లు సమాచారం. పుస్తక దుకాణాల వారే అధికంగా అన్ని పాఠశాలలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒక్కో పాఠశాల నుంచి సుమారు 400 నుంచి 1200 మంది పిల్లలు ఉంటున్నారు. ఇలా వారి సంఖ్యను బట్టి బడులకు కమిషన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలన్నీ అక్కడే కొనాలే నిబంధనను పెడుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారి చెప్పిన ధరలకే తీసుకోవాల్సి వస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు కోట్ల రూపాయల్లో లావాదేవీలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక్కో బడిలో ఒక్కో విధమైన ధరల్ని నిర్ణయించారు. తరగతుల వారీగా పాఠ్యపుస్తకాలతోపాటుగా నోటు పుస్తకాలను అమ్ముతున్నారు. ఏ ఒక్కటి తీసుకోకున్నా ఒప్పుకోవడం లేదు. సట్టణంలో ఒకటి రెండు బడులకు మినహాయిస్తే ఏ ఒక్క చోట విద్యార్థులు ఆడుకునేందుకు మైదానాలు లేవు. పైగా విద్యార్థులకు క్రీడల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఫీజు వసూలు చేస్తున్నారు. మైదానం సంగతేంటని.. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారంలో ఒక రోజు పట్టణశివారులో ఉన్న మైదానానికి పిల్లలను బస్సులో తీసుకెళ్తామనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

# మిర్చితో నష్టం..పత్తితో కలసి వచ్చేనా?

ఆదిలాబాద్,మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుడు పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

# రద్దు చేయాలి...

న్యూఢిల్లీ :నీట్-యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు జరిగిన నేపథ్యంలో బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. అవకతవకలపై దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు రోడ్డెక్కాయి. ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం ప్రదర్శించారు. గురువారం నాడిక్కడ జేఎన్‌యూఎస్ యూతో పాటు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీఎస్ఎఫ్, టటవైఎస్, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ (శాస్త్రి భవన్) కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగాయి. ఢిల్లీ పోలీసులు విద్యార్థులపై దాడికి దిగారు. విద్యార్థినులనూ మగ పోలీసులు కొట్టారు. అనంతరం విద్యార్థులను అరెస్టు చేసి ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసుల దౌర్జన్యాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. యూజీసీ నెట్, నీట్, సెంట్రల్ యూనివర్సిటీస్ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూసెట్) నిర్వహణలో పేపర్ లీక్‌లు, స్కామ్‌లతో సహా ఎన్టీఏ చుట్టూ ఉన్న వివాదాల నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అర్హత లేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ డిమాండ్ చేశారు. పరీక్షల మాల్ ప్రాక్టీస్‌కు కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ నివాసం ఎదుట ఆందోళన చేస్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో సర్వకళాశాల ఎదుట నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై పోలీసులు దారుణంగా దాడి చేశారు. యూపీతో పాటు బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్,

# గార్మెంట్ రంగంలో వెనకబడి ఉన్నాం

జగిత్యాల,పత్తిని పండించడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నా గార్మెంట్ తయారీ రంగంలో వెనకబడి ఉన్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని అన్నారు. చిన్న దేశమైన బంగ్లాదేశ్ 10 శాతం, చైనా 38 శాతం గార్మెంట్ తయారీ రంగంలో ముందున్నాయని మంత్రి చెప్పారు. ఈ పరిస్థితి మారాలన్నారు. స్థానికంగా దుస్తులను తయారు చేయడం వల్ల ఇతర దేశాలతో పోటీ పడాలని ఆయన సూచించారు. తద్వారా స్థానికులకు, ఈ రంగంలో ఉన్నవారికి మంచి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. మనదగ్గర పండుతున్న పత్తితో దేశంలో నంబర్ వన్ స్థానాన్ని అక్రమించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలు భివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమని గుర్తించిన కెసిఆర్ అనేక కార్యక్రమాలతో దారి చూపారని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యమని చాటారని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో 14 ఏళ్ళ శాంతియుత పోరాటం చేసి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ అన్నారు.

# నెరవేరిన చంద్రబాబు శపథం

అమరావతి,చంద్రబాబు చేసిన ప్రతినను నిలబెట్టుకున్నారు. అయిదేళ్ల క్రితం 23 స్థానాలకే పరిమితమైన స్థాయి నుంచి.. అసెంబ్లీలో వ్యక్తిత్వ హననం, తన కుటుంబ సభ్యులకు జరిగిన అవమానం, అధికార పక్ష సభ్యుల వ్యక్తిగత దూషణల నేపథ్యంలో ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ, తిరిగి ఈ సభకు ముఖ్యమంత్రిగానే వస్తానని సవాలు చేసిన చంద్రబాబు రెండున్నరేళ్లు తిరిగేసరికి అన్నంత పనీ చేశారు. నిజానికి అంతకు మించే చేశారు. తనను, తన పార్టీని తీవ్ర అవమానాలకు గురిచేసిన వైసీపీకి ప్రతిపక్షహోదా సైతం లేకుండా చేసి తలెత్తుకుని అసెంబ్లీలో అడుగుపెట్టారు. మెజార్టీ సాధించి సిఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపరచడంతో సీఎంగానే మళ్లీ అడుగుపెడతానని 2021లో ఆయన శపథం చేశారు. అది నేడు నెరవేరింది. సమావేశాల ప్రారంభం నేపథ్యంలో అసెంబ్లీకి చంద్రబాబు వచ్చారు. తొలుత అక్కడి మెట్ల వద్ద ప్రణమిల్లి లోపలికి అడుగుపెట్టారు. అనంతరం శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత శాసనసభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెదేపా ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలింగనం చేసుకున్నారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం, దానికి కొందరు వైకాపా సభ్యులు వంత పాడటం, సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడంతో చంద్రబాబు ఆరోజు తీవ్ర మనస్తాపం చెందారు. ఇన్నేళ్లూ పరువు కోసం బతికాను. అలాంటిది ఈ రోజు సభలో నా భార్య ప్రస్తావన తెచ్చి అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. ఇలాంటి సభలో నేనుండను. మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు. మీ అందరికీ ఓ నమస్కారం' అని 2021 నవంబరు 19న శాసనసభలో చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. ప్రజాక్షేత్రంలోనే వైకాపాపై బదులు తీర్చుకుని, ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగు పెట్టారు. చంద్రబాబుకు అసెంబ్లీలో ఎదురైన అవమానాలు చూసిన వారెవ్వరూ మళ్లీ ఆయన పుంజుకోగలుగుతారని ఊహించి ఉండరు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబుకి మొదటి 40 ఏళ్లు ఒక ఎత్తయితే ఈ అయిదేళ్లు ఒకెత్తు. ఈ విషయం చంద్రబాబే స్వయంగా అసెంబ్లీ సాక్షిగా ఎన్నోసార్లు చెప్పారు. గతంలో ఆయన మహా మహా నాయకులను ఢీకొట్టారు. గెలుపోటములు రాజకీయాల్లో సహజం. గెలిచిన పార్టీ నాయకులు ఓడిన నాయకులను విమర్శించడం, ప్రతిపక్షం సైతం అధికార పక్షంపై రాజకీయ విమర్శలు చేయడం సహజం. కానీ జగన్ మార్కు కక్ష సాధింపు రాజకీయం మాత్రం ఆయన ఎదురు చూసింది కాదు. ఎన్నడూ లేనన్ని అవమానాలూ, కక్ష సాధింపులు ఎదుర్కొన్నారు. టీడీపీ నాయకుల ఆర్థిక మూలాల్ని దెబ్బతీశారు. ఆత్మస్థైర్యాన్ని నీరుగార్చారు. అక్రమ కేసులు బనాయించారు. భౌతిక దాడులు, హింస యథేచ్ఛగా సాగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినా అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. ఏకంగా చంద్రబాబు ఇంటిపైకి ఓ నేత మందీమార్బలంతో దండెత్తినా చర్యల్లేవు. చంద్రబాబుపై, తెదేపా నాయకులపై వైసీపీ నాయకులు వెకిలి మాటలతో రెచ్చిపోతోంటే నిలువరించాల్సిన జగన్ అసెంబ్లీలో వారిని నవ్వుతూ ప్రోత్సహించారు. చివరికి తన భార్య వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడేసరికి చంద్రబాబు తట్టుకోలేక పోయారు. తిరిగి ముఖ్యమంత్రయ్యాకే అసెంబ్లీకొస్తానంటూ శపథం చేసి బయటకు వచ్చారు. మీడియా సమావేశంలో ఎప్పుడూ హుందాగా ఉండే మనిషి కన్నీటి పర్యంతమయ్యారు. పెద్ద పెద్ద నాయకులతో పనిచేశాం. కానీ ఈ రెండున్నరేళ్లలో పడ్డ అవమానాలు ఎప్పుడూ చూడలేదు. వ్యక్తిగతంగా, పార్టీపరంగా అవమానించారు. ఏ పరువు కోసం ఇన్నేళ్లుగా బ్రతికానో.. . నా కుటుంబం, నా భార్య విషయం కూడా సభలోకి తీసుకొచ్చి దారుణంగా అవమానించారు' అని భావోద్వేగానికి లోనయ్యారు. తిరిగిఇన్నాళ్ల తరువాత ఆయన ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. అసెంబ్లీలో శపథం అనంతరం సైతం చంద్రబాబు పార్టీని, క్యాడర్ ని నిలబెట్టుకునేందుకు ఎంతో శ్రమించారు. రాష్ట్రమంతటా సభలు, సమావేశాలతో పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. నవయువకుడిలా రాష్ట్రంలో ఎక్కడ సమస్య జరిగినా ఎలుగెత్తి చాటారు. అమరావతిపై పోరాడారు. జంగారెడ్డి గూడెంలో నాటు సారా మరణాలపై గళమెత్తారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారు. ఈ క్రమంలోనే తాను ఏదైతే జీవితంలో చూడకూడదనుకున్నారో అది కూడా చూశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎ37 గా ఆయన్ని అరెస్టు చేయడంతో 53 రోజులు జైలు జీవితం సైతం గడిపారు. అక్కడి నుంచే పార్టీకి ఆదేశాలిస్తూ కుమారుడు లోకేష్ సాయంతో కార్యక్రమాలు రూపొందించారు. ఏపీ హైకోర్టు ఆరోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో బయటకు వచ్చారు. జనసేన, భాజపాతో కలిసి 164 స్థానాలతో చరిత్రలో లేని విజయం సొంతం చేసుకుని, జగన్ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం లేకుండా చేసి సింహంలా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు చంద్రబాబు. అయితే తాను జైలులో ఉన్న సమయంలో తనకు జనసేన అధినేత పవన్ అండగా నిలిచిన తీరుని చంద్రబాబు మరువలేదు. ఇప్పటికీ చంద్రబాబు పలు సందర్భాల్లో పవన్ తనకు, పార్టీకి నైతిక స్థైర్యం ఇచ్చిన సంగతి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన తరువాత సైతం ఆయనకు తన ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించారు. అంతే కాకుండా తన ఫొటోతో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ పవన్ ఫొటో కూడా ఉండాలని ఆదేశించి తన మనసులో పవన్ స్థానమేంటో చూపించారు.

# రాజకీయాలకు అడ్డాగా సిరిసిల్ల అర్బన్ బ్యాంకు...




సిరిసిల్ల: రాజకీయాల్లోకి అరంగేట్రం చేయాలనుకున్న కొత్త తరం ముందుగా సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికలను వేదికగా చేసుకుంటున్నారు. గతంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా ఎన్నికై ఆ తరువాత మున్సిపల్ కౌన్సిల్ బాట పట్టి తమ సత్తాను చాటుకున్న ఉదంతాలు ఉన్నాయి. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో రాణించినవారు మున్సిపల్ ఎన్నికల్లో వారందరూ రాణించలేక పోయినప్పటికీ.. అనేక మంది ముందుగా రాజకీయాలకు " ప్రిలిమినరీ పరీక్ష " గా అర్బన్ బ్యాంకును వేదికగా చేసుకోవడం ఆనవాయితీగా మారింది.

ఎందరో అరంగేట్రం

గతంలో సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా ఎన్నికైన పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఇటు టీడీపీలోనూ, తర్వాత బీఆర్ఎస్ పార్టీల్లోనూ రాణించారు. ప్రస్తుతం చక్రపాణి సతీమణి జిందం కళ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నిక చేయించడంలో విజయవంతం అయ్యారు. మరో బీఆర్ఎస్ నేత, ప్రస్తుత బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, పవర్ లూమ్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్ రెండు పర్యాయాలు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా ఎన్నికై తర్వాత ఐదేళ్ల పాటు ఇదే బ్యాంకు చైర్మన్ గా కొనసాగి రాజకీయాల్లో రాణిస్తున్నారు. కొత్తగా రాజకీయాలలోకి వచ్చే యువత అర్బన్ బ్యాంకును రాజకీయాలకు వేదికగా చేసుకుని అరంగేట్రం చేస్తుండగా మున్సిపల్ కౌన్సిలర్ గా పదవులు నిర్వహించిన వారు కొందరు తిరోగమన దిశగా మళ్లీ అర్బన్ బ్యాంక్ వైపు వచ్చిన వారు లేకపోలేదు.

అందరి చూపు అటువైపే..

అయితే బ్యాంకు సేవలపై, కార్యకలాపాలపై, బ్యాంకును ఎలా అభివృద్ధి చేయాలనే అవగాహన లేని అనేకమంది కొత్త, పాత రక్తం సైతం అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో పాల్గొనడానికి చొరవ చూపుతున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికీ రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వడంతో అర్బన్ బ్యాంకు ఎన్నికల్లోకి ఆశావహులు ఎగబడుతున్నారు. కొత్తగా రాజకీయ రంగ ప్రవేశం చేసే వారికి రాజకీయ పార్టీలు ఊతం ఇవ్వడంతో ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ఖర్చుకు కూడా వెనుకాడడం లేదు. ఆర్థికంగా లేకపోయినప్పటికీ రాజకీయాలపై మక్కువ ఉన్నవారు మున్సిపల్ ఎన్నికల్లో భారీ ఖర్చు పెట్టలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో వారందరూ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పాల్గొని తమ బలాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

డబ్బులతో డైరెక్టర్గా..

అయితే, బ్యాంకు ద్వారా ప్రజలకు ముఖ్యంగా పేదలు, బడుగు వర్గాలకు ఎలా సేవలు అందించాలనే ధ్యేయంతో కాకుండా నిబద్ధతకు తిలోదకాలు ఇస్తూ డబ్బులతో డైరెక్టర్ గా ఎన్నికై తర్వాత చైర్మన్ ఎన్నికల్లో పెట్టిన ఖర్చంతా రాబట్టుకుంటున్నారు. అలా రాజకీయాలు చేసేవారే తెరపైకి రావడం శోచనీయంగా భావిస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా నామినేషన్ వేయడానికి బదులు, చైర్మన్ అభ్యర్థులు నామినేషన్లు వేసే డివిజన్లలో నామినేషన్లు వేస్తూ డబ్బులకు అమ్ముడుపోయి చైర్మన్ స్థానం అభ్యర్థులను ఏకగ్రీవం చేయడానికి అనుకూలంగా పోటీ నుండి ఉపసంహరించుకోవడం లాంటి చర్యలపై బ్యాంకు ప్రాథమిక సభ్యులు దుయ్యబడుతున్నారు.

# పాకిస్తాన్ కంటే భారత్‌లోనే అణ్వాయుధాలు ఎక్కువ, మరి చైనాలో..?

భారత్‌లో 172 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉన్నాయని, పాకిస్తాన్‌లో 170 ఉన్నాయని స్వీడిష్ థింక్ ట్యాంక్ స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సోమవారం విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. చైనాలో సుమారు 500 అణ్వాయుధ వార్‌హెడ్‌ల వరకు ఉన్నాయని అది చెబుతోంది. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా, భారత్, పాకిస్తాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్‌లు తమ ఆయుధ నిల్వలను నిరంతరం ఆధునీకరించుకుంటున్నాయని ఇయర్‌బుక్ 2024లో సిప్రీ పేర్కొంది. కొన్ని దేశాలు గత సంవత్సరం అణ్వాయుధాలను తీసుకువెళ్లడానికి కొత్త వ్యవస్థలను ఎంచుకున్నాయి. ఆ రిపోర్టు ప్రకారం 2024 జనవరి నాటికి ప్రపంచంలో సుమారు 12,221 వార్‌హెడ్‌లు ఉన్నాయి. వీటిలో 9,585 ఆయుధాలను అవసరమైతే వాడటానికి నిల్వ చేశారు.

అణ్వాయుధాల పోటీ

అణ్వాయుధాల విషయంలో భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య పోటీ ఉన్నట్లు నివేదికలోని డేటాను బట్టి తెలుస్తోంది. 2024 జనవరి నాటికి, భారత్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్‌ల సంఖ్య 172కి పెరిగింది, అదే సమయంలో పాకిస్తాన్‌లో వీటి సంఖ్య 170కి చేరింది. సిప్రీ నివేదిక ప్రకారం, భారత్‌ను ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తుండగా, సుదూర ప్రాంతాలను చేరగల ఆయుధాల మోహరింపుపై భారత్ దృష్టి సారిస్తోంది.

చైనాతో పెరుగుతున్న ఆందోళన

2023 జనవరిలో చైనాలో 410 వార్‌హెడ్‌లు ఉన్నాయని, ఏడాదిలో అంటే 2024 జనవరి నాటికి వాటి సంఖ్య 500కి పెరిగిందని.. వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సిప్రీ తెలిపింది. సిప్రీ రిపోర్టు ప్రకారం, చైనా క్షిపణులలో కొన్నింటికి అణు వార్‌హెడ్‌లు కూడా అమర్చి ఉండవచ్చు. రాబోయే రోజుల్లో చైనా సైన్య నిర్మాణం ఆసక్తికరంగా ఉండనుంది. బహుశా అది అమెరికా, రష్యా వంటి ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను ఎక్కువగా మోహరించవచ్చు. కాగా, ఈ రెండు దేశాలతో పోలిస్తే చైనా ఆయుధాల నిల్వ చాలా తక్కువ. భారత్, పాకిస్తాన్, ఉత్తర కొరియాలు తమ క్షిపణులను న్యూక్లియర్ వార్‌హెడ్‌లతో సన్నద్ధం చేసే దిశగా కదులుతున్నాయి. ఇప్పటికే రష్యా, ఫ్రాన్స్, అమెరికా ఈ పని చేస్తుండగా తాజాగా చైనా కూడా అదే దారిలో ఉంది. ఇది వార్‌హెడ్‌ల విస్తరణను మరింత వేగవంతం చేస్తుంది. సిప్రి నివేదికపై డిఫెన్స్ విశ్లేషకులు, జేన్స్ డిఫెన్స్ వీక్లీ దక్షిణాసియా మాజీ కరస్పాండెంట్ రాహుల్ బేడీ, బీబీసీ ప్రతినిధి ఇక్బాల్ అహ్మద్‌తో మాట్లాడారు. "ఈ రిపోర్టులో అతిపెద్ద విషయం ఏమిటంటే, చైనా అణ్వాయుధాల నిల్వ పెరుగుతోంది. ఈ రోజు 500 వార్‌హెడ్‌లున్నాయి, 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపు అవుతుందనేది ఆందోళన కలిగిస్తుంది" అని అన్నారు.

రష్యా , అమెరికాలో ఎన్ని అణ్వాయుధాలున్నాయి?

సిప్రీ నివేదిక ప్రకారం ప్రపంచంలోని మొత్తం అణ్వాయుధాలలో అమెరికా, రష్యాలలోనే 90 శాతం ఉన్నాయి. 2023లో రెండు దేశాల అణ్వాయుధాల నిల్వలలో పెరుగుదల లేదు. రష్యా 2023 జనవరిలో 36 న్యూక్లియర్ వార్‌హెడ్‌లను బలగాలతో మోహరించినట్లు అంచనా. బెలారసియన్ గడ్డపై రష్యా అణ్వాయుధాలను మోహరించినట్లు వార్తలు వచ్చినప్పటికీ, వాటి ఆధారాలు దొరకలేదు. అయితే, రష్యా, అమెరికా రెండూ తమ నిల్వల నుంచి 1,200 అణ్వాయుధాలను తొలగించాయి. ఇవి క్రమంగా పాడైపోతున్నాయి. పాశ్చాత్య దేశాలలో అణ్వాయుధాల నిల్వలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వీటితో పోలిస్తే



చైనాలో అణ్వాయుధ నిల్వలు తక్కువ. అయినా కూడా చైనాను నిలవరించడంపై చాలా మంది మాట్లాడుతున్నారు. ఇదే విషయంపై రాహుల్ బేడీని ప్రశ్నించగా.. "అణ్వాయుధాల విషయంలో దేశంలో ఎన్ని ఆయుధాలు ఉన్నాయనేది ముఖ్యం కాదు, అవి ఎంత విధ్వంసకరమన్నదే ముఖ్యం" అని ఆయన అన్నారు.

అలర్ట్ మోడ్‌లో ఎన్ని వార్‌హెడ్‌లు ఉన్నాయి?

సిప్రి నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలిస్టిక్ క్షిపణులపై 2,100 వార్‌హెడ్‌లు అమర్చి ఉన్నాయి. ఇవన్నీ దాదాపు అమెరికా, రష్యాలకు చెందినవి. అయితే, తొలిసారిగా చైనా కూడా ఇదే పద్ధతిని అవలంభించింది. మరోవైపు, ఉత్తరకొరియా వద్ద 50 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉన్నాయి. అయితే, మరిన్ని అణ్వాయుధాల తయారీ దిశగా ఆ దేశం వేగంగా అడుగులు వేస్తోంది. అణ్వాయుధాలను అభివృద్ధి చేయడం ఆ దేశ జాతీయ భద్రతా వ్యూహంలో ముఖ్యమైన భాగంగా మారిందని సిప్రి తెలిపింది. ఉత్తర కొరియా వద్ద 90 అణు వార్‌హెడ్‌లను తయారు చేసేందుకు సరిపడా అణు పదార్థాలు ఉన్నాయని సిప్రి అంచనా వేసింది.

ఇజ్రాయెల్ వద్ద ఎన్ని అణ్వాయుధాలున్నాయి?

తమ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని ఇజ్రాయెల్ బహిరంగంగా అంగీకరించడం లేదని సిప్రి చెబుతోంది. అదేసమయంలో ప్లూటోనియం ఉత్పత్తి రియాక్టర్ సైట్‌ను ఇజ్రాయెల్ అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు కనిపిస్తోందని పేర్కొంది. అణ్వాయుధాల సంఖ్య పెరుగుతుండటంపై సిప్రి డైరెక్టర్ డాన్ స్మిత్ ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రచ్ఛన్న యుద్ధ యుగంలో ఆయుధాలు నాశనమవుతున్నందున, మొత్తం అణు వార్‌హెడ్‌ల సంఖ్య తగ్గుతోంది, అయితే ఆపరేషనల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌ల సంఖ్య ఏడాదికేడాది పెరగడం దురదృష్టకరం" అని అన్నారు. "రాబోయే రోజుల్లో ఇలాంటి వార్‌హెడ్‌ల సంఖ్య తగ్గబోదని తెలుస్తోంది. ఈ ఆయుధాల సంఖ్య మరింత పెరగనుంది. ఇది చాలా ఆందోళనకరం. ఈ సమయంలో ప్రపంచ అస్థిరతకు అనేక కారణాలు ఉన్నాయి. ఇవి రాజకీయ శత్రుత్వం, ఆర్థిక అసమానతలు, పర్యావరణ రంగంలో అస్థిరత పెరగడం, ఆయుధాల పోటీ కారణాలు కావొచ్చు. ప్రపంచంలోని ప్రధాన శక్తులు ఆయుధాల పోటీ నుంచి వైదొలగాల్సిన సమయం ఆసన్నమైంది" అని స్మిత్ అభిప్రాయపడ్డారు. ఇది ప్రమాదకర సమయమని రాహుల్ బేడీ కూడా అంగీకరిస్తున్నారు. "యుక్రెయిన్‌తో యుద్ధ సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాలతో దాడి చేస్తామని బెదిరించారు. ఇరాన్ కూడా అణ్వాయుధాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఇజ్రాయెల్ వద్ద కూడా ఉన్నాయి, కొత్త ఆయుధాలను అభివృద్ధి చేస్తోంది. ప్రపంచ ఉనికికి ఇది నిజంగా ఆందోళనకరం" అని రాహుల్ బేడీ అన్నారు.

# జగన్‌ను ఇప్పుడు ఎవరు ఓదార్చాలి

అమరావతి, మాజీ సీఎం జగన్ గురించి ఆయన ఎక్కువగా ఊహించుకుంటున్నారని.. ఆయనకు అంత సీన్ లేదని మొన్నటి ఎన్నికల్లో తెలిసిపోయిందని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణం రాజు వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. జగన్ ఓదార్పు యాత్ర ఎందుకని.. ఆయన ఎవర్నీ ఓదారుస్తారని.. ఆయననే ప్రజలు ఓదర్చాలని ఎద్దేవా చేశారు. వైసీపీ కార్యకర్తలపై దాడులు, అధికారులను బదిలీ చేస్తున్నారని జగన్ అంటున్నారని... కార్యకర్తలపై ఒకటి రెండు చోట్ల దాడులు జరిగాయని అంటున్నారని.. అది వ్యక్తిగత కక్షలు కానీ పార్టీ విబేధాలు కాదని స్పష్టం చేశారు. జగన్ ఎందుకో తెగ బాధపడి పోతున్నారని దెప్పిపొడిచారు. మరి ముగ్గురు టీడీపీ కార్యకర్తలను ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ మూకలు చంపేశారని మండిపడ్డారు. మరి దానికీ జగన్ ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ఆయన చేసినట్టు అంత అధ్వానమైన పరిపాలన చేయరని మండిపడ్డారు. మరి వైసీపీ హయాంలో చేసిన దాడులు, హక్కులు హననం ఇంకా ఎప్పుడు జరగదని చెప్పారు. తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారికి ఇంకా పూర్తి శిక్ష పడలేదని అన్నారు. ఆయనకు ఏడేళ్లు కఠిన కారాగార శిక్ష పడాలని... అప్పుడే ఆ అధికారికి శిక్ష పడినట్టు అవుతుందని చెప్పుకొచ్చారు జగన్ దెబ్బకు ఆర్థికంగా మూడేళ్లు పూర్తి అధ్వాన్నంగా ఉందని విమర్శలు చేశారు. మరో మూడేళ్లు కోలుకునే పరిస్థితి లేదని అన్నారు. అందుకనే నియోజకవర్గంలో స్వచ్ఛందంగా పనులు చేపట్టేందుకు విరాళాలు అడిగానని చెప్పారు. ప్రజల్లో ఎన్డీఏ పాలనపై మంచి స్పందన కనిపిస్తుందని అన్నారు. ఐదేళ్లు ఆయన ఎలా కళ్లు మూసుకుని తెరుస్తారో ఆయనకే తెలియాలని రఘురామ చెప్పారు.

# డిప్యూటీ సీఎం పవన్ ఓఎస్డీగా కృష్ణతేజ

అమరావతి,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఓఎస్‌డీగా కేరళలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి మైలవరపు వీఆర్ కృష్ణతేజ నియామకం దాదాపుగా ఖరారు అయినట్లే అంటున్నారు. సాధారణంగా ఆర్‌డీఓ స్థాయి అధికారులను మంత్రులకు ఓఎస్‌డీలుగా నియమిస్తారు. అయితే పవన్‌కల్యాణ్ కోసం.. ఐఏఎస్ అధికారి అయిన కృష్ణతేజ నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి పంపాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కృష్ణతేజ గతంలో కేరళ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ, పర్యాటకశాఖ డైరెక్టర్, ఎస్సీ అభివృద్ధిశాఖ డైరెక్టర్, అలప్పుజ జిల్లా కలెక్టర్‌గా సేవలందించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కృష్ణతేజ రెండు రోజుల కిందట సచివాలయంలో పవన్‌కల్యాణ్‌ను కలిశారు. త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా కృష్ణతేజ అందించిన సేవలకు గాను జాతీయ బాలల రక్షణ కమిషన్ ఆయనను పురస్కారానికి ఎంపిక చేసింది. బాలల హక్కుల రక్షణలో త్రిసూర్ జిల్లాను ఆయన దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. 2023 మార్చిలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన 609 మంది విద్యార్థులను గుర్తించి.. దాతల సహకారంతో ఉన్నత చదువులకు చేయూత అందించారు. కరోనా సమయంలో భర్తలను పోగొట్టుకున్న 35 మంది వితంతువులకు ఇళ్లు నిర్మించడంతో పాటు 150మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఐఏఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆయన అద్భుత పనితీరుతో తనదైన ముద్ర వేస్తున్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్

వరంగల్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని ఉందని తరుచుగా చెప్పిన జయశంకర్ ఆ కల నేరవేరకుండానే 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆచార్యకు పలువురు నివాళి అర్పించారు. ఆయన త్యాగనిరతిని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలి పోయారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఓయూలో పీహెచ్‌డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుంచి 1981 వరకు కేయూ రిజిస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి గా పనిచేశారు. 1969 తెలంగాణా ఉద్యమంలో జయశంకర్ చురుగ్గా పాల్గొన్నారు. అంతకుముందు 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్-ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. 1954లో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చారు. 2001 నుంచి కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పలు పుస్తకాలు రాశారు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలని అనేవారు. :తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరుమార్చి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరుపెట్టారు. అలాగే 2016 అక్టోబరు 11న తెలంగాణలో కొత్తగా ఏర్పాటుచేసిన 21 జిల్లాలలో ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేసారు.

## విదేశీ గ్రాడ్యుయేట్లకు వెంటనే గ్రీన్ కార్డ్

వాషఙంగ్టన్, అధ్యక్ష ఎన్నికల్లో తలపడుతున్న మాజీ అధ్యక్షుడు ట్రంప్ గెలుపు కోసం నానా తంటాలు పడుతున్నారు. ఇదులో భాగంగా అమెరికా కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విదేశీ విద్యార్థులకు నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. కంపెనీలు విదేశాల నుంచి ప్రతిభావంతులను నియమించుకోవడంపై మీ ప్రణాళికలేంటని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. ఎన్నికల ప్రచారంలో వలస విధానంపై తరచూ విరుచుకు పడే ఆయన నోటినుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ కాగానే ఈ దేశంలో ఉండేందుకు వీలుగా డిఎ÷-లొమాతో పాటే నేరుగా గ్రీన్ కార్డ్ ఇవ్వాలని అనుకుంటున్నాను. అది రెండేళ్లు.. నాలుగేళ్లు.. ఇలా విద్యాభ్యాసం వ్యవధితో సంబంధం లేదు. జూనియర్ కాలేజ్‌లకు కూడా దీన్ని వర్తింపజేయాలని భావిస్తున్నానని ట్రంప్ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే దీనిపై దృష్టి సారిస్తానని వెల్లడించారు. కరోనా వైరస్ కారణంగానే గతంలో దీన్ని అమలు చేయలేకపోయానని సమర్థించుకున్నారు. వీసా సమస్యల కారణంగా భారత్, చైనా వంటి దేశాల నుంచి వస్తున్న చాలామంది అమెరికాలో ఉండలేకపోతున్నారని తెలిపారు. వారంతా సొంత దేశాలకు వెళ్లి వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రెండోసారి అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగనున్న ట్రంప్ సాధారణంగా ప్రచార కార్యక్రమాల్లో విదేశీ వలస విధానంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తుంటారు. కానీ, అందుకు భిన్నంగా ఈసారి ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అక్రమ వలసదారులు దేశంలో నిరుద్యోగం, హింస, నేరాలు, వనరుల దోపిడీకి కారణమవుతున్నారని పలు సందర్భాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను అధికారంలోకి వస్తే వారందరినీ తిప్పి పంపిస్తానని హామీ ఇచ్చారు. అక్రమంగా వలస వచ్చేవారిపైనే తమ దృష్టి ఉంటుందని ట్రంప్ ప్రచార బృందం పలుమార్లు వివరణ ఇచ్చింది. కానీ, ఆయన అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధ వలసదారులపైనా ఆంక్షలు విధించారు. కుటుంబ ఆధారిత వీసాలు, వీసా లాటరీ విధానంలో మార్పులు చేశారు. 2017లో అధికారం చేపట్టిన వెంటనే 'బై అమెరికన్, హైర్ అమెరికన్ పేరిట ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత నైపుణ్యం గల వారికి మాత్రమే బిజినెస్ వీసాలు జారీ చేసేలా సంస్కరణలు చేపట్టాలని అప్పటి క్యాబినెట్‌కు

# ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ఆ మూడే కీలక లక్ష్యాలు!



అమరావతి,ఏపీలో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ముందు మూడు ప్రధాన లక్ష్యాలు కనిపిస్తున్నాయి. పదేళ్లుగా అవి జనం కోరుకుంటున్నవి. ఈ మూడింటిలో ముఖ్యమైనది రాజధాని నిర్మాణాన్ని తర్వగా పూర్తి చేయడం. దీనితో పాటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఆ ఫలాలను రైతులకు అందించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. మరో ముఖ్యమైన అంశం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలిపివేయించడం. విశాఖ ఉకును ప్రైవేటీకరిస్తామని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమైనా కేంద్రం వెనక్కి తగ్గలేదు.ఇప్పుడు కేంద్రంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్నందున ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. విభజన సందర్భంగా నాటి యూపీఏ ప్రభుత్వం ఏపీకి స్పెషల్ స్టేటస్‌తో పాటు, పరిశ్రమల్లో రాయితీ ఇస్తామని హామీ ఇచ్చింది. పదేళ్లుగా ఇవి అమల్లోకి రాలేదు. ఏపీ సీఎం వైజాగ్‌ను ఆర్థిక రాజధానిగా ప్రకటించాక అక్కడి మరిన్ని పరిశ్రమలు వచ్చేలా, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేలా ఆ నగారాన్ని తీర్చిదిద్దడం ఆయన ముందున్న పెద్ద సవాలని విశ్లేషకులు చెబుతున్నారు.రానున్న రోజుల్లో ఏపీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు తన క్యాబినెట్ కూర్పులోనూ కూటమి భాగస్వామ్యపక్షాలను ప్రాధాన్యం కల్పించారు. రాజకీయ కక్షల కంటే రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుత విజయానికి అనుగుణంగా వారికి అభివృద్ధి ఫలాలు అందించాలన్నది తన ఉద్దేశమని చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం దానిపై దృష్టి సారించినట్టు కనిపిస్తున్నది. రాజధాని నిర్మాణం త్వరగా పూర్తి కావడానికి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించుకోవడం ఈసారి కష్టమేమీ కాకపోవచ్చు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం కూడా ఏపీకి రాజధాని అమరావతే అని అనేకసార్లు స్పష్టం చేసింది.ఇప్పుడు కేంద్రంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్నందున మోదీ ప్రభుత్వం రాజధాని నిర్మాణం త్వరగా పూర్తి కావడానికి అవసరమయ్యే నిధులను అందించాల్సి ఉన్నది. ఒకవేళ ఏపీకి పరిశ్రమల్లో రాయితీ ఇస్తే తెలంగాణకు కూడా ఇవ్వాలి. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పార్లమెంటులోనూ, బయట కూడా బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. చంద్రబాబు ఏపీ, తెలంగాణ తనకు రెండు కండ్లు అని ఉద్యమ సమయంలో అన్నారు. ఇప్పుడు పరిశ్రమలకు రాయితీ విషయంలో తెలంగాణ పట్ల ఎలా వ్యవహరిస్తారు? రేవంత్ ప్రభుత్వంతో ఎలాంటి సంబంధాలు నెలకొల్పుతారనే చూడాలి.పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెలగపూడిలోని సచివాలయంలో తన చాబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. రాజధాని నిర్మాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం చేస్తామని, 15 రోజుల్లో అధ్యయనం చేసి టైమ్ బౌండ్ నిర్ణయిస్తామని చెప్పారు.

# ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్‌కు గడ్డుకాలం



నిజామాబాద్,మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరడంతో జిల్లాలో ఇక బిఆర్ఎస్ ఖాళీ కానుందన్న ప్రచరం సాగుతోంది. ఆయన అనుచరులు కూడా త్వరలోనే పార్టీని వీడుతారని అంటున్నారు. మాజీ మంత్రి, బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి మరీ కలిశారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు.

సీఎం ఆహ్వానం మేరకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరిక ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి బాటలోనే బాన్సువాడ బీఆర్ఎస్ శ్రేణులు పయనిస్తున్నాయి. ఆయనతో పాటు కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు బీఆర్ఎస్ శ్రేణులు. ఫలితంగా త్వరలోనే బీఆర్ఎస్ శిబిరం ఖాళీ అవనున్నట్లు కనిపిస్తోంది. ఇక ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానూ ఇదే పరిస్థితి నెలకొంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు సైతం కాంగ్రెస్ వైపు తొంగి చూస్తున్నారు. పోచారం వెంట కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. గతంలోనూ ఇదే సీన్ జరిగింది. అప్పట్లో టీడీపీ నుంచి టీఆర్ఎస్‌లో(బీఆర్ఎస్) చేరిన మొదటి నేత పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఇప్పుడు కూడా పోచారం వెంట అదే సీన్ రిపీట్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అప్రతిహతంగా పదేళ్లు రాష్టాన్ని ఏలిన పార్టీ బీఆర్ఎస్‌కు గడ్డుకాలం నడుస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు.. ఆ పార్టీ ఉనికినే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మార్చేశాయి. 39 మంది ఎమ్మెల్యేలు గెలుపొందగా.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. దీంతో.. పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలో చేరేందుకు సిద్ధమైపోతున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు కాంగ్రెస్, బీజేపీల్లోకి వలస వెళ్లగా.. ఇప్పుడు మరికొందరు నేతలు అదే బాటలో ఉన్నారు. ముఖ్యంగా ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీజేపీలో చేరేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక అడుగు ముందుగానే ఉందని చెప్పొచ్చు. సీఎం రేవంత్ రెడ్డి అటు పాలనలో.. ఇటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలోనూ తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను స్వయంగా కలిసిన ఆయన.. కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

# ఇప్పుడా కరువు పరిశీలన..?



హైదరాబాద్,గత ఏడాది రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితుల పరిశీలనకు ఒకవైపు వర్షాలు..మరో వైపు ఖరీఫ్ పనులకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో కేంద్ర బృందం రాష్ట్రంలో జరగడం విస్తుగొలుపుతోంది. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి అన్నదాతలు, గ్రామీణ ప్రజల ఇక్కట్ల గురించి శ్రద్ధ ఏపాటిదో ఇది తేటతెల్లం చేస్తోంది. కరువు సాయం కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించగా కేంద్ర ప్రభుత్వం 'స్పందించి', బృందాన్ని ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయి పరిశీలనకు పంపే సమయానికి మరుసటి ఏడాది రుతుపవనాలు వచ్చేశాయి. బుధ, గురు వారాల్లో కేంద్ర బృందం కలిసి కరువును 'అంచనా' వేసింది. వర్షపు జల్లుల మధ్యే కర్నూలు జిల్లాలో బృందం చేరింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో అనంతపురం జిల్లాలో రైతులు పంట పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఆ పనుల మధ్యే రైతులతో బృందం సభ్యులు మాట్లాడారు. నెల్లూరు జిల్లాల్లో మెట్ట ప్రాంతాల కరువు బృందం పర్యటన సాగింది. కరువు తీవ్రతపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌లు తిలకించారు. కర్నూలు, శ్రీ సత్యసాయి, నెల్లూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో రైతులతో ముఖాముఖి జరిగింది.ఆరు జిల్లాల్లోని 87 మండలాల్లో కరువు నెలకొందని, రబీ సీజన్‌లో పంటలు దెబ్బతిన్నాయని సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర అధికారులు. 2.52 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, రైతులు రూ.228 కోట్ల మేర నష్టపోయారని వివరించారు. 'శనగ, జొన్న పంటల దిగుబడి 75 శాతం తగ్గింది. సాగుచేసిన ప్రతి ఎకరాకు బీమా సదుపాయం కల్పించాలి. 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, డ్రిప్పులు, స్పింక్లర్ పైపులు అందించాలి. పంట నష్టపరిహార పరిమితిని రెండు హెక్టార్ల నుండి నాలుగు హెక్టార్ల వరకు పెంచాలి. నష్టపరిహారాన్ని ఎకరాకు రూ.నాలుగు వేల నుంచి రూ. పది వేలకు పెంచాలి. పశుగ్రాసం లేక పశువుల పోషణ భారంగా మారిందని, దాణాలేక అల్లాడుతున్నాయని పాడి రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. పశుగ్రాసాన్ని సబ్సిడీతో అందివ్వాలి' అని కరువు బృందం సభ్యులను కలిగి ఉన్నారు. సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా ప్రతిపాదనలు పంపిస్తామని బృందం సభ్యులు ఎప్పటిలాగే హామీ ఇచ్చారు. కరువు ప్రాంత రైతాంగానికి ఈ తంతు బాగా తెలుసు!నిరుడొచ్చిన కరువు గురించి పరిశీలన బృందాలను ఈ ఏడాది పంపించినంత 'ఉదారత్వం' కేంద్ర ప్రభుత్వానిది! తమది రైతు ప్రభుత్వమని గట్టిగా బాకాలూదిన గత రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన ఇన్‌పుట్ ??సబ్సిడీ, బీమా పరిహారం చెల్లించకపోవడం మరో వంచన. వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో నిరంతర కరువు పీడిత ప్రాంతాలను వ్యవసాయదారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమానుష వైఖరికి ఇదో నిదర్శనం. కేంద్రం సహాయం రాలేదన్న పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదు. పేరుకు డ్రౌట్ మాన్యువల్‌లో వున్నప్పటికీ దాన్ని అమలు చేసిన పాపాన పోలేదు. కరువు, వరదలు, తుపాన్లు సంభవించినపుడు బాధితులకు కేంద్రం ఇచ్చే సహాయం వారి దయాదాక్షిణ్యం కాదు. అది బాధ్యత. ఇటువంటి సందర్భాల్లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం కోసం రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు గట్టిగా కృషి చేయాలి. కానీ సీపీఎం, సీపీఐ, వామపక్షాలు, కొన్ని ప్రజా సంఘాలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపి అడుగులకు మడుగులొత్తుతున్నాయి. వారి మెతక వైఖరి మూలంగానే కేంద్ర పాలకులకు ఈ రాష్ట్రం అంటే చులకనగా ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ మనుగడకు ఈ రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీల మద్దతు కీలకంగా ఉన్న ఈనాటి పరిస్థితులలోనైనా వారి వైఖరి మారాలి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన నిధులను రప్పించాలి. రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానానికి పోయిన వైసిపి పార్లమెంటులో తనకున్న బలంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి. అలాగాకుండా ఈ మూడు పార్టీలు గత పదేళ్ల మాదిరిగా బిజెపికి వంత పాడితే రాష్ట్ర ప్రజలు సహించబోరు. ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో అప్పుడు తప్పక చెబుతారు. తస్మాత్ జాగ్రత్త!

# కేంద్రంలో బాబు చక్రం తిప్పుతారా? మోదీ, షా రాజకీయాలకు బలవుతారా?



న్యూఢిల్లీ : ఏపీలో కొత్తమంత్రి వర్గం కొలువుదీరింది. శుక్రవారం నుంచి ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారాలు మొదలయ్యాయి. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా లేక సాధారణ ఎమ్మెల్యే తరహాలో అసెంబ్లీలో కూర్చొంటుండగా.. ఇక కొత్త ప్రభుత్వ పాలన ఏపీలో కొనసాగనున్నది. ఇదే ప్రభుత్వం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా కూడా ఉంటున్నది. అయితే.. రాష్ట్ర ప్రయోజనాలు సాధించుకునే దిశగా వాజ్‌పేయి హయాంలో మాదిరిగా చంద్రబాబుకు లేదా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు చక్రం తిప్పే అవకాశాలు ఉంటాయా? లేదా? అనే ప్రశ్న తలెత్తుతున్నది. చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా ప్రధాని నుంచి గట్టి ఆలింగనం అందింది. అది ఆలింగనమేనా? లేక దృతరాష్ట్ర కౌగిలా? అనేది రానున్న రోజుల్లో నడిచే రాజకీయాలు నిరూపించనున్నాయి. మోదీ హృదయపూర్వకంగానే తనను ఆలింగనం చేసుకున్నారనే అభిప్రాయంతో చంద్రబాబు ఉంటారని, లేదా దేశవ్యాప్తంగా తనకు తగ్గిన ప్రాభవం నేపథ్యంలో తన పాత స్వభావాలను మార్చుకుని, సుద్దపూసగా మారిపోయాననే సంకేతాన్ని మోదీ ఇచ్చినట్టుగానీ కచ్చితంగా చెప్పలేమని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.నిజానికి మోదీ, అమిత్‌షా రాజకీయ చదరంగం ఎలా ఉంటుందనే విషయం చంద్రబాబుకు స్వీయానుభవమే ఉన్నది. ఎన్నికలకు ముందు తనపై క్రిమినల్ కేసు మోపడంలో ఈడీ పోషించిన కీలక పాత్రను చంద్రబాబు మర్చిపోతారని కూడా చెప్పలేమని అంటున్నారు. ఆ కేసు కారణంగానే చంద్రబాబు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కానీ.. అదే జైలు జీవితం చంద్రబాబుకు విశేష జనాదరణను మళ్లీ తెచ్చిపెటింది. అప్పటిదాకా తనకు వివాదాస్పద బిల్లుల ఆమోదంలో పరోక్షంగా మద్దతు ఇస్తూ వచ్చిన జగన్ మోహన్‌రెడ్డిని కాదని చంద్రబాబును మోదీ, షా తమ భాగస్వామిని చేసుకున్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రచారంలో జగన్‌పై మోదీ తీవ్రస్థాయి విమర్శలు చేసిన సందర్భాలు కూడా లేవు. ఎన్నికల తర్వాత పరిస్థితి ఎటు పోయి ఎటు వస్తుందోనన్న అనుమానంతోనే మోదీ అటు జగన్‌ను కూడా ఆప్షన్‌గానే ఉంచుకున్నారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికలు జరిగే నాటికి జగన్ పార్టీ గట్టిపోటీనే ఇస్తున్నదనే వాదనలు ఉండటం కూడా ఇందుకు ఒక కారణంగా భావించారు.ఇప్పుడు చంద్రబాబు అటు అసెంబ్లీ ఎన్నికల్లో, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో స్వీప్ చేసిన నేపథ్యంలో చంద్రబాబును మోదీ 'ఆలింగనం' చేసుకోవడానికి ఇబ్బంది పడలేదు. ఇక జగన్‌పై వరుస కేసులు నమోదవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తనను ఐదేళ్లుగా నానా హింసలు పెట్టిన గత ముఖ్యమంత్రిపై చంద్రబాబు ప్రతీకారం తీర్చుకోకుండా ఉంటారని చెప్పలేం. అదే సమయంలో మోదీ, షా విభజించి పాలించే రాజకీయాల పట్ల కూడా చంద్రబాబు అవగాహనతోనే ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే.. మోదీ గత పాలనపై చంద్రబాబుకు విస్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయనేది ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతున్నది. ఇప్పుడు జనం మోదీలో మార్పు కోరుతూ ఇచ్చిన తీర్పు తర్వాత ఆయన మారుతారా? అనేది ఒక ప్రశ్న. ఆనాడు మోదీ పాలన గురించి చంద్రబాబు వ్యాఖ్యలను ఒకసారి గమనిస్తే.. 'భారతదేశ ప్రతిష్ఠాత్మక సంస్థలను మోదీ పద్ధతి ప్రకారం ధ్వంసం చేశారు. బీజేపీ పాలనలో స్వతంత్ర సంస్థలు, ప్రజాస్వామ్యం దాడికి గురవుతున్నాయి' అని చెప్పారు. మోదీతో వ్యవహారాలు చేసే సమయంలో చంద్రబాబు ఈ మాటలను బాగా గుర్తు పెట్టుకోవాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినప్పటికీ.. కొంపలేమీ మునిగిపోలేదన్న పద్ధతిలో మోదీ, షా మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ.. తమ పాత విధానాలనే కొనసాగించే దారిలోనే ఉన్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో చంద్రబాబు జాగ్రత్తగా ఉండకపోతే అసలుకే ఎసరు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని చెబుతున్నారు. ఎందుకంటే ఇదే టీడీపీ నుంచి రాజ్యసభ సభ్యులను బీజేపీ గుంజుకున్నది. మహారాష్ట్రలో తన మిత్రపక్షమైన శివసేనను చీల్చింది. ఒడిశాలో బిజు జనతాదళ్‌ను, బీహార్‌లో జేడీయూను, తమిళనాడులో అన్నాడీఎంకేను చీల్చింది. మెజార్టీ ఉన్న సమయంలోనే ఈ పనులు చేసిన మోదీ, షా.. బీజేపీకి సంఖ్యాబలం తక్కువగా ఉన్న సమయంలో మళ్లీ పాత కుట్ర కత్తులను బయటకు తీసే ప్రమాదం లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబు, ఆయన కీలక భాగస్వామి పవన్ కల్యాణ్ సైతం వీటిని గమనంలో ఉంచుకుంటే మంచిదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ఇద్దరు మంత్రులకు 'అధికారిక సమాచారం' బాధ్యతలు



హైదరాబాద్, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని మీడియాకు అందించే బాధ్యతను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అప్పగిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఇతర మంత్రులను ముఖ్యంగా ముగ్గురు సీనియర్లను కట్టడి చేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి నిర్ణయం తీసుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. క్యాబినెట్‌లోని కొందరు సీనియర్ మంత్రులు తన మాట వినడం లేదని, మీడియాకు తరుచూ లీకులు ఇస్తున్నారని సీఎం భావిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో కొన్నాళ్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అంతర్గతంగా తీసుకుంటున్న నిర్ణయాలు, చర్చిస్తున్న అంశాలను కూడా కొందరు అత్యుత్సాహంతో బయటికి చెప్తుండటంతో నష్టం వాటిల్లుతున్నదని సన్నిహితుల దగ్గర అసహనం వ్యక్తంచేసినట్టు సమాచారం. మరోవైపు కొందరు మంత్రులు సైతం తమ శాఖకు చెందిన సమాచారం ఇతర మంత్రులు ఎలా చెప్తారంటూ సీఎంకు ఫిర్యాదు చేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అధికారిక సమాచారాన్ని అందించే బాధ్యతను ఆ ఇద్దరు మంత్రులకు అప్పగించారని చెప్పుకుంటున్నారు. మంత్రులంతా తమ శాఖల అంశాలను మాత్రమే మాట్లాడాలని సీఎం ప్రెస్‌మీట్‌లో చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో మంత్రులు ఇతర అంశాలు మాట్లాడొద్దని కట్టడి చేయడంతోపాటు ఒకవేళ మాట్లాడినా వాటికి ఎలాంటి విలువ ఉండదని సీఎం బహిరంగంగానే చెప్పినట్టయ్యింది. అయితే, ఈ నిర్ణయం ఎవరిని ఉద్దేశించి తీసుకున్నారనే చర్చ మొదలైంది. ముగ్గురు సీనియర్ మంత్రులను కట్టడి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వారు ప్రెస్‌మీట్ పెట్టినప్పుడు అన్ని అంశాలపై మాట్లాడుతున్నారని, తమకు సన్నిహితులైన జర్నలిస్టులకు లీకులు ఇస్తున్నారని సీఎం దృష్టికి వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే 'కట్టడి' చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

'ఇన్‌సైడ్' చెప్పొద్దు?

మీడియాకు వరుసగా లీకులు ఇస్తుండటంపై క్యాబినెట్ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. సీఎంతో మంత్రుల సమావేశాలు, క్యాబినెట్ సమావేశాలు, ఉప సంఘం సమావేశాల సందర్భంగా జరిగే చర్చల గురించి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి చెప్పొద్దని ముఖ్యమంత్రి స్పష్టంచేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. విషయాలు బయటికి వెళ్తే మంత్రుల మధ్య అనైక్యత ఉన్నదని బయట చర్చ జరుగుతున్నదని అనుకున్నట్టు తెలిసింది. అందుకే అధికారిక సమాచారం ఇచ్చే బాధ్యతను ఇద్దరు మంత్రులకు ఇవ్వాలని చర్చించి, నిర్ణయం తీసుకున్నారని సమాచారం. దీంతోపాటు క్యాబినెట్ సమావేశంలో బడ్జెట్‌పై చర్చ జరిగినట్టు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత పెట్టాలా? లేదా కొనసాగుతుండగానే బడ్జెట్ ప్రవేశపెట్టొచ్చా? అని చర్చించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రానికి ఏ మేరకు నిధులు వస్తాయో తెలుస్తాయని, కాబట్టి పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతుండగానే రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకోవచ్చని అధికారులు చెప్పినట్టు సమాచారం. దీనిపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిసింది.

## ప్రొఫెసర్ పల్లా లావణ్యపై సస్పెన్షన్ ఎత్తివేత

విశాఖపట్నం, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భార్య ప్రొఫెసర్ లావణ్యాదేవిపై సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. ఆమె ఆంధ్రా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భర్త తరఫున ప్రచారంలో పాల్గొన్నారన్న ఆరోపణలతో ఉన్నతాధికారులు అప్పట్లో లావణ్యాదేవిని సస్పెండ్ చేశారు.

# అయ్యన్న అనుభవం ఇదే!



అమరావతి,ఆంధ్రప్రదేశ్ 16వ అసెంబ్లీ స్పీకర్ గా సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం పవన్ కల్యాణ్, లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు అయ్యన్న పాత్రుడి తరుపున నామినేషన్ దాఖలు చేశారు! ఈ సమయంలో ఒక్క నామినేషనే దాఖలవ్వడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.అవును... ఆంధ్రప్రదేశ్ నూతన శాసన సభాపతిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని, ఆయన ఎన్నికను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ లు ఆయనను సభాపతి స్థానంలో కూర్చుండబెట్టారు.

అయ్యన్నపై చంద్రబాబు ప్రశంసల జల్లులు!:

ఈ సందర్భంగా స్పందించిన చంద్రబాబు... స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై ప్రశంసల జల్లులు కురిపించారు.

ఇందులో భాగంగా... అయ్యన్న కరుడుగట్టిన పసుపు యోధుడని, 42 ఏళ్లుగా పసుపు జెండా మోసిన పోరాట యోధుడని, ఈయన తెలుగుదేశం పార్టీ ముద్దుబిడ్డ అని చంద్రబాబు కొనియాడారు. 42 ఏళ్లుగా ఒకే నియోజకవర్గాన్ని నమ్ముకున్న వ్యక్తి అని తెలిపారు.ఇదే సమయంలో నర్సీపట్నం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అయన్నపాత్రుడు గత ఐదేల్లుగా ఎన్నో ఇబ్బందులు పడ్డారని చంద్రబాబు తెలిపారు. ఇందులో భాగంగా అయ్యన్నాపాత్రుడిపై సుమారు 20కి పైగా కేసులు పెట్టి ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని.. ఇదే సమయంలో ఆయనపై అత్యాచారం కేసు కూడా పెట్టారని, ఇది దారుణం అని అన్నారు!

జగన్ గైర్హాజరుపై భిన్నాభిప్రాయాలు!:

మరోపక్క ఈ రోజు స్పీకర్ ఎన్నిక అని సమాచారం అందించినా వైఎస్ జగన్ గైర్హాజరవ్వడంపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సభా సంప్రదాయాల ప్రకారం శుక్రవారమే స్పీకర్ ఎన్నిక గురించి వైసీపీ నేతలకు అధికార పక్షం చెప్పిందని తెలుస్తుంది. అయినప్పటికీ ఈరోజు జగన్ ఆ కార్యక్రమానికి హాజరవ్వకపోవడం చర్చనీయాంశం అవుతోంది.ఈ నేపథ్యంలో ఇది సభా సాంప్రదాయం కాదని గైర్హాజరవ్వడం కరెక్ట్ కాదని.. స్పీకర్ ఎన్నిక సమయంలో అధికార పక్ష నాయకుడితో పాటు ప్రతిపక్ష నాయకుడు కూడా ఉండటం సంప్రదాయమని టీడీపీ నేతలు ఫైరవుతున్నారు! అయితే... జగన్ ప్రధాన ప్రతిపక్ష నేత కాదని.. కేవలం పులివెందుల ఎమ్మెల్యే అని.. ఆయన హాజరుకానంత మాత్రాన్న ఏమీ ఇబ్బంది లేదని మరో కామెంట్ వినిపిస్తుంది!

అయ్యన్న అనుభవం ఇదే!:

కాగా... అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న అయ్యన్నపాత్రుడికి నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉంది. 1983లో టీడీపీ ఆవిర్భావంతో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన.. ఓసారి ఎంపీగా పనిచేశారు. ఈ క్రమంలో పదిసార్లు నర్సీపట్నం నుంచి పోటీ చేసి ఏడుసార్లు గెలిచారు. అదేవిధంగా ఐదు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన అనుభవమూ ఆయన సొంతం.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com